తెలుగు అనువాదం కేవలం అభ్యర్ధుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 202/R & T/Rect.2/2016-5

తేదీ : 02.08.2016

# పత్రికా ప్రకటన

యస్.సి.టి.పి.సి (సివిల్) (పురుషులు & స్త్రీలు) పోస్టులకు, యస్.సి.టి.పి.సి (ఏ.ఆర్) (పురుషులు & స్త్రీలు) పోస్టులకు, ప్రిజన్స్ విభాగంలో వార్డర్ (పురుషులు), వార్డర్ (స్త్రీలు) పోస్టులకు రిక్రూట్‌మెంట్.

---

నోటిఫికేషన్ Rc. No. 202/R & T/Rect.2/2016 తేదీ 22.07.2016 ప్రకారం ఆన్‌లైన్ అప్లికేషన్ ఫారములు అభ్యర్ధులకు 03.08.2016 తేదీ ఉదయం 10.గం. నుంచి అందుబాటులో ఉంటాయి. వెబ్‌సైటు recruitment.appolice.gov.in నుంచి సబ్మిట్ అప్లికేషన్ ఆప్షను అభ్యర్ధులు సెలెక్టు చేసుకుని అప్లికేషనులో వివరాలు నింపగలరు. అయితే అప్లికేషను సబ్మిట్ చేసేముందు నోటిఫికేషనులో పేర్కొన్న క్రింది విషయాలను ఒకసారి సరిచూసుకోగలరు.

1. అర్హత : వయసు, విద్యార్హతలు, శారీరక ప్రమాణాలు

2. అర్హులైనట్లయితే అభ్యర్ధులు ముందుగా అప్లికేషను రుసుము రు.300/- (ఓ.సీ.& బి.సి.లకు), రు. 150/- (యస్.సీ.& యస్.టీ.లకు) చెల్లించవలసి ఉంటుంది. ఈ రుసుమును ఏ.పి.ఆన్‌లైన్ లేద మీ సేవా సెంటర్లలో మీ వివరాలను, నోటిఫికేషనులో పేర్కొన్న వివరాలను తెలియజేస్తూ చెల్లించవచ్చు. క్రెడిట్‌కార్డు, డెబిట్‌కార్డు, ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ల ద్వారా ఆన్‌లైన్ పేమెంటు సదుపాయం లేదు.

ఒకసారి చెల్లించిన రుసుము తిరిగి ఇవ్వబడదు. అందువల్ల అభ్యర్ధులు ముందుగానే అర్హతలను చూసుకోవడం మంచిది. సరయిన మొత్తం మాత్రమే డిపాజిట్ చేయాలి. ఆ తర్వాత అభ్యర్ధి తన వివరాలతో ఆన్‌లైన్ అప్లికేషను ఫారం దాఖలు చేయవచ్చును. ఆన్‌లైన్ అప్లికేషను ఫారం ఏ.పి.ఆన్‌లైన్, లేదా మీ సేవా కేంద్రాల నుంచి దాఖలు చేయవచ్చును. లేదా వెబ్‌సైట్ recruitment.appolice.gov.in లోకి డైరెక్టుగా లాగాన్ అయి దాఖలు చేయవచ్చును.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్